క్లుప్తంగా

అందుబాటులో జీలుగ విత్తనాలు

కొడకండ్ల: మండలకేంద్రంలోని ఆగ్రోస్ కేంద్రంలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి రాజు మంగళవారం తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు పట్టాపాస్ బుక్, ఆధార్, బ్యాంక్‌అకౌంట్ జి రాక్స్‌లు తీసుకొని ఏఈఓలకు అందించి విత్తనాలు కొనుగోలు చేసుకొవచ్చని ఆయన తెలిపారు.

ఎన్నిక



నీల సోమన్న, పట్టణ అధ్యక్షుడు

స్టేషన్‌ఘన్‌పూర్: కడియం యువసేన ఘన్‌పూర్ పట్టణ అధ్యక్షుడిగా డివిజన్‌కేంద్రానికి చెందిన నీల సోమన్న ఎన్నికయ్యారు. కడియం యువసేన, కడియం సోషల్ మీడియా ఘన్‌పూర్ పట్టణ కమిటీలను డివిజన్ కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, బూర్ల లతాశంకర్, కడి యం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలమకంటి నాగరాజు, ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు జీడి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. కడియం యువసేన ఘన్‌పూర్ పట్టణ అధ్యక్షుడిగా నీల సోమన్న, ఉపాధ్యక్షులుగా గొడుగు భగత్, కామళ్ల రాజశేఖర్, భాస్కుల సునీల్, ప్రధాన కార్యదర్శులుగా కొలిపాక వెంకటేష్, భాస్కుల రవి, చింత నాగరాజు, నీల పరశు రాములు, ఎండీ.షఫి, సహా య కార్యదర్శులుగా గట్టు రాజు, నీల సాంబరాజు, కోశాధికారిగా అక్కపల్లి శ్రీను, సోషల్‌మీడియా ఇన్‌చార్జ్‌లుగా పిల్లి అఖిల్, జీడి మహేష్, రెండ్ల వెంకటేష్ ఎన్నికయ్యారు. శ్రీకాంత్, యాట అశోక్, శ్రీనివాస్, భీమేష్, మురళి, సాయిరాం, శ్రీకాంత్, సూర్య, రాములు పాల్గొన్నారు.

పోచన్నపేటలో తాగునీటికి తండ్లాట



బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేట 8వ వార్డులో తాగునీటి సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ వార్డులో నల్లాల ద్వారా వచ్చే నీరు అరకొరగా వస్తుండడంతో కాలనీవాసులకు సరిపోవడం లేదన్నారు. గత 15 రోజులుగా నీరు సరిగా రాకపోవండంతో చాలా ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. పైపుల్లో ఎక్కడో చెత్త తట్టుకోవడంతో నీటి సరఫరా జరగడం లేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వార్డుకు తాగునీరు సమృద్ధిగా వచ్చేలా చూడాలని కోరుతున్నారు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం



రఘునాథపల్లి: మండలంలోని గబ్బెటలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై రఘుపతి మంగళవారం తెలిపారు. తెల్లవారు జామున దేవరుప్పుల మండలం కోలుకొండ వాగు నుంచి అదే గ్రామానికి చెందిన మూడు ట్రాక్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు భాషంపల్లి సందీప్, జూకంటి సంపత్, జూకంటి రమేష్, కన్నెబోయిన నర్సయ్యలపై కేసు నమోదు చేశామన్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.

చిత్తు కాగితాల పేరుతో సామగ్రి చోరీ



చిల్పూరు: చిత్తు కాగితాలు, ప్లాసిక్ సామాన్లు సేకరించే వారిగా నటిస్తూ ఇళ్ల ముందు ఉండే విలువైన సామగ్రిని చోరీచేస్తున్న మహిళలను గ్రామస్తులు వెంబడించడంతో వాటిని వదిలి పరారయ్యారు. ఈ ఘటన మండలంలోని పల్లగుట్టలో మంగళవారం జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గతవారం రోజులుగా గ్రామంలో ఏడుగురు మహిళలు చిత్తుకాగితాలు, ప్లాస్టిక్ సామాను సేకరించి అదే గ్రామంలో విక్రయిస్తున్నారు. దీంతో వారు ఇళ్ల ముందుకు వచ్చినా అనుమానించలేదు. కాగా, మంగళవారం మధ్యాహ్నం తాళాలు వేసిన ఇళ్ల ముందు ఉన్న విలువైన సామగ్రిని మహిళలు సంచుల్లో నింపుకుని చోరీ చేసి వెళ్తుండగా గ్రామస్తులు చూసి వారినివెంబడించగా సంచులను వదిలి పరారయ్యారు. విషయాన్ని చిల్పూరు పోలీసులకు తెలుపడంతో ఎస్సై వినయ్‌కుమార్ అక్కడకు చేరుకుని సామగ్రిని పరిశీలించారు. అందులో నల్లాలకు ఉపయోగించే మోటార్లు, గిన్నెలు తదితర వస్తువులు కనిపించాయి. వాటిని సంబంధీకులకు అప్పగించారు. విలువైన వస్తువులను ఇంటి బయట ఉంచవద్దని ఎస్సై గ్రామస్తులకు సూచించారు.

ఐక్య పోరాటాలు చేయాలి



రఘునాథపల్లి: నినాదాలు చేస్తున్న నాగరాజు తదితరులు



పాలకుర్తి: జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

రఘునాథపల్లి/పాలకుర్తి: సీఐటీయూ ఆవిర్భావ స్ఫూర్తితో ఐక్య పోరాటాలు చేయాలని ఆ సంఘం నాయకులు అన్నారు. మంగళవారం రఘునాథపల్లి, పాలకుర్తి మండల కేంద్రాల్లో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసే మతతత్వ శక్తులను ఓడించాలన్నారు. అన్ని రకాల దోపిడీ అణచివేతలను అంతం చేయాలనే లక్ష్యంతో కార్మిక వర్గం శ్రమజీవులందరిని ఏకం చేసేందుకు సీఐటీయూ పని చేస్తుందన్నారు. కార్మిక వర్గ ఐక్యతే ధ్యేయంగా, వారి హక్కుల కోసం సీఐటీయూ పని చేస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు చిట్యాల సోమన్న, పొదల నాగరాజు, బైరగోని బాలయ్య, కడారి యాదగిరి, అంజనేయులు, వెంకటయ్య, వీరస్వామి, వెంకట్‌నర్సు, ఉప్పలయ్య, రమేష్, అబ్బాస్, అంబటి సోమయ్య, శేరు సమ్మయ్య, బి.యాకయ్య, ఎం.డి మైబూ, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి



తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న గుడిసెవాసులు

బచ్చన్నపేట: మండలంలోని గోపాల్‌నగర్‌లో 174 సర్వే నంబర్‌లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కాపాడాలని గుడిసె వాసులు ధర్నా నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేసి సీనియర్ అసిస్టెంట్ సుమన్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బెల్లం కొండ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని పేదలకు ఇళ్ల నిర్మాణానికి అందించాలన్నారు. ధర్నాలో రామగళ్ల అశోక్, శ్రీనివాస్, శైలజ, సుధాకర్, ఎల్లయ్య, అయిలయ్య, నర్సింహులు, యాదగిరి, బుచ్చమ్మ, ఈరమ్మ, హరిస్వర్ణ, సుహాసిని, లక్ష్మి, గుడిసెల వాసులు తదితరులు పాల్గొన్నారు.

చేతివృత్తులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తిదారులను ప్రోత్సహిస్తుందని నాయీబ్రాహ్మణ ఐక్య వేదిక రాష్ట్ర ప్రచార కార్యదర్శి తేలుకంటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులకు జీవనోపాధి కోసం రూ.లక్ష ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారని తెలిపారు. అట్టి డబ్బులను పూర్తి సబ్సిడీతో చెక్కుల రూపంలో స్వయంగా లబ్ధిదారులకే అందించాలని, బ్యాంకుల్లో జమ చేస్తే బ్యాంక్ అధికారులు కొర్రీలు పెడుతారని అన్నారు. నాయిబ్రాహ్మణులను గుర్తించిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాయకులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న తహసీల్దార్ విమల

చిల్పూరు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 3వ తేదీన రైతు వేదికల వద్ద రైతులతో నిర్వహించే సమావేశాలను విజయవంతం చేయాలని తహసీల్దార్ విమల కోరారు. మంగళవారం మండలంలోని రాజవరం, చిల్పూరు, మల్కాపూర్, లింగంపల్లి గ్రామాల్లోని రైతు వేదికలను తహసీల్దార్ సందర్శించారు. లింగంపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఏఈఓలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు వేదికల్లో రైతులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను తెలియజేయాలన్నారు. ఎంపీడీఓ పులుగు వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఓ మధుసూదన్, సర్పంచ్ ఏదునూరి రవీందర్, కార్యదర్శులు, ఏఈఓలు పాల్గొన్నారు.

నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసిన కొలిపాక సతీష్



స్టేషన్‌ఘన్‌పూర్: హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డిని ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి చెందిన పార్టీ జిల్లా నాయకుడు, వరంగల్ వెస్ట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొలిపాక సతీష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నాయిని రాజేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వరంగల్ వెస్ట్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా పార్టీ అధిష్టానం నియమించినందున మర్యాదపూర్వకంగా రాజేందర్‌రెడ్డిని కలిసినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

ప్రజాగర్జన సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: సీపీఐ ఆధ్వర్యంలో జూన్ 4న కొత్తగూడెంలో నిర్వహించనున్న ప్రజాగర్జన భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తోట రమేష్ కోరారు. ఈ మేరకు ప్రజా గర్జన సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను డివిజన్ కేంద్రంలో సీపీఐ మండల నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోట రమేష్ మాట్లాడుతూ దేశంలో నిరంకుశ, అవినీతి పాలన సాగుతుందని, 'మోదీ హటావో.. దేశ్‌కో బచావో' అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలంతా ఐక్య ఉద్యమాలు చేయాలని, రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. సీపీఐ నాయకులు సముద్రాల రాజు, బూర్ల యాదగిరి, ప్నా సాయిలు, అజయ్, గట్టుమల్లు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



విరాళం అందజేస్తున్న సంఘం బాధ్యులు

చిల్పూరు: గ్రామ దేవతల ఉత్సవాలకు దాతల సహకారం అభినందనీయమని బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన ఉత్సవ కమిటీ చైర్మన్ గంగుల సంపత్‌రెడ్డి అన్నారు. లింగంపల్లిలో జూన్ 7 నుంచి 9 వరకు నిర్వహించే బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాల కోసం మంగళవారం గ్రామానికి చెందిన ఎస్సీ కుల సంఘం బాధ్యుడు మోతె గట్టయ్య రూ. 50 వేలు, యాదవ సంఘం నుంచి పురుమాని సంపత్ రూ. 84 వేలను విరాళంగా చైర్మన్‌కు అందజేశారు. సర్పంచ్ రవీందర్, ఉప సర్పంచ్ కంకటి రాజన్న, సమ్మక్క-సారలమ్మ జాతర చైర్మన్ శ్రీనివాస్ ఉన్నారు.

ఎస్సైని కలిసిన సీపీఐ నాయకులు



జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శంకర్‌నాయక్‌ను సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై శంకర్‌నాయక్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. నాయకులు ఎండి యాకుబ్‌పాషా, పెండ్యాల సమ్మయ్య, అన్నెపు అజయ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

'మోసంతో మద్యం విక్రయాలు'



మాట్లాడుతున్న బేజాడి బీరప్ప

బచ్చన్నపేట: రాష్ట్రంలో మద్యం విక్రయాలకు బెల్టు షాపులు లేవని చెబుతూ గల్లీకో బెల్టు షాపు నడుస్తున్నా పట్టించుకోకుండా సీఎం కేసీఆర్ మోసంతో మద్యం విక్రయిస్తున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో వడగళ్ల వర్షంతో పంట రాలి అన్నదాత కన్నీరు పెడుతుంటే బీఆర్‌ఎస్ నాయకులు మాత్రం ఆత్మీయ సమ్మేళనం పేరుతో చిందులు వేస్తున్నారని అన్నారు. పంట నష్టాన్ని అంచనా వేయకుండా అందరూ బాధిత రైతులను ఒకే విధంగా చూస్తున్నారని అన్నారు. రైతుబంధు పేరుతో అన్నదాతకు రావాల్సిన అన్ని సబ్సిడీలను ఆపివేశారని అన్నారు. రైతు రుణ మాఫీ ఊసే ఎత్తడం లేదని, నూతన పంట రుణాలను కూడా సకాలంలో అందించడం లేదన్నారు. అన్నదాత సమస్యలను విస్మరించిన ప్రభుత్వాలకు మున్ముందు మనుగడ ఉండబోదని హెచ్చరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దొంతుల చంద్రమౌళి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అఫ్జల్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్, మండల అధ్యక్షులు బంగారు మహేష్, ఉమ్మెంతల మల్లారెడ్డి, సర్పంచ్ ముక్కెర కర్ణాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 8న చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే రాజయ్య మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2 నుంచి నిర్వహించనున్న తెలంగాణరాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా అధికారులు బాధ్యతగా, సమన్వయంతో పనిచేయాలన్నారు. డప్పు చప్పుళ్ళు, కోలాటాల నృత్యాలు, బోనాలు, బతుకమ్మలతో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఘన్‌పూర్ తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఇరిగేషన్ డీఈలు సంపత్‌కుమార్, ప్రశాంతి, రవీందర్, ఏఈలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం



జఫర్‌గఢ్: ఆర్థికసాయం అందజేస్తున్న ట్రాక్టర్ ఓనర్లు



బచ్చన్నపేట: ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

కొడకండ్ల: మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన గుర్రం చెన్నమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబాన్ని మండల బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్ మంగళవారం పరామర్శించారు. మృతురాలి కుమారులైన బీఆర్‌ఎస్ నాయకులు గుర్రం వెంకన్న, శ్రీనులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. యూత్ నాయకులు పనస యాకేష్, సుమంత్, ఉపేందర్, అశోక్, అనీల్, కుమార్, కొమురెల్లి, అంజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నపెండ్యాలలో..

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన తాళ్లపల్లి అంజిబాబు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు మంగళవారం మండల, గ్రామ శాఖ అధ్యక్షులు సురేష్, ఇల్లందుల యాదగిరి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు దుర్గాప్రసాద్, ఊమ్లానాయక్, యాదిరెడ్డి, సునీల్, భిక్షపతి, శ్యామ్, లింగయ్య, అనీల్, రాము సారయ్య పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: మండల కేంద్రానికి చెందిన ఎండి మజహర్ ఇటీవల మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న గ్రామ ట్రాక్టర్ల ఓనర్లు బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. అన్నెబోయిన భిక్షపతి, ఎండి మహబుబూఅలీ, తోట రమేష్, నల్లబోయిన రాజు, కాలువ రవి, ఇల్లందుల మొగిళి, కుల్లా రాజు, తోట శంకర్, ఎండి రజాక్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న సర్పంచ్‌కి..

బచ్చన్నపేట: మండలంలోని బసిరెడ్డిపల్లి సర్పంచ్ బాలగోని పర్శరాములుగౌడ్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, తనతో పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితులు మంగళవారం పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. నీల కుమారస్వామి, బుర్ర శ్రీనివాస్, రవికుమార్, గణేష్, ఉపేందర్, బలరాం, గోర్ల కుమార్ ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందజేస్తున్న కిరణ్‌కుమార్‌గౌడ్

బచ్చన్నపేట: మండలంలోని వంగ సుదర్శన్‌నగర్ గ్రామానికి చెందిన వెంకట్రామ్ ఎల్లమ్మకు ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నాగపూరి కిరణ్‌కుమార్‌గౌడ్ రూ.లక్ష ఎల్‌ఓసీని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎల్లమ్మ పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతుందని నిరుపేద కుటుంబం కావడంతో ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం ఎల్‌ఓసీని మంజూరు చేయించామన్నారు. చంద్రమౌళి, దేవేంద్ర, వినోద్‌కుమార్, ప్రవీణ్, అఖిల్, ఉదయ్, రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ



స్టడీమెటీరియల్ అందుకున్న విద్యార్థులు

పాలకుర్తి: పాలకుర్తి జెడ్పీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో స్పోకెన్ ఇంగ్లిష్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. మంగళవారం మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ వ్యవస్థాపకుడు గంట రవీందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన 15 రోజుల స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ప్రధానోపాధ్యాయుడు పోతుగంటి నర్సయ్య, సొసైటీ సభ్యుడు జిలుకర తిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

కట్టమైసమ్మల వద్ద దావత్

లింగాలఘణపురం: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 2 నుంచి జరిగే వేడుకల్లో ఆయా గ్రామాల్లోని చెరువుల వద్ద ఉండే కట్టమైసమ్మల వద్ద గ్రామస్తులకు దావత్ ఏర్పాటు చేయాలనే యోచనలో ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుంది. అందులో భాగంగా నీటిపారుదల శాఖ అధికారులు ఆయా మండలాల్లోని గ్రామాల్లో చెరువుల సంఖ్య ఎంత, ఎన్ని చెరువుల వద్ద కట్టమైసమ్మ గుడులు ఉన్నాయనే వివరాలను సేకరిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం మండల నీటిపారుదల శాఖ ఏఈ లక్ష్మణ్ గ్రామాల్లోని చెరువులు, కట్టమైసమ్మ గుడి వివరాలు సేకరించారు. మండలంలో 15 చెరువులకు కట్టమైసమ్మలు ఉన్నట్లుగా గుర్తించారు. మేకపోతులను బలిచ్చి గ్రామస్తులకు అక్కడే భోజనాలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించారు.

విద్యుత్ అధికారులు బాధ్యత వహించాలి




బాధిత రైతు శ్రీనును పరామర్శిస్తున్న రామ్మోహన్‌రెడ్డి

దేవరుప్పుల: విద్యుదాఘాతంతో మూగజీవాల మరణాలకు విద్యుత్ శాఖ బాధ్యత వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కడవెండిలో ఇటీవల విద్యుదాఘాతంతో కాడెడ్లను కోల్పోయిన బాధిత రైతు పెద్ది శ్రీను పరామర్శించారు. వ్యవసాయ భూముల్లో కరెంటు సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఇలాంటి మూగజీవాల మృత్యువాతలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టడమేగాక బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించకుంటే ఆందోళన అనివార్యమన్నారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్‌కుమార్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్

దేవరుప్పుల: తెలంగాణ వీరత్వానికి ప్రతీకగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవిత చరిత్ర చిరస్మరణీయమని సామాజిక నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం పెద్దమడూరులో కామారెడ్డిగూడెం గౌడ సంఘం వినతి మేరకు సర్దార్ పాపన్న స్మారక విగ్రహం ఇప్పించినందుకు గాను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సామాజిక చరిత్రలో ఇలాంటి మహనీయులు ఉంటారని, వారి ఆశయసాధన దిశలో నడిచినప్పుడు సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మొలుగూరి రమేష్, పులి భాస్కర్, సోమనర్సయ్య పాల్గొన్నారు.

'మిషన్ భగీరథ' నీరు వృథా..



ఎన్యానాయక్‌తండా వద్ద లీకేజీతో వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

తరిగొప్పుల: ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తీసుకువచ్చి ఇంటింటికీ తాగునీరు అందిస్తోంది. పైపులైన్ లీకేజీతో మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్నప్పటికీ సంబంధిత అధికారులు, సిబ్బంది పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండలకేంద్రంలోని శివారు తండా ఎన్యానాయక్ తండా వద్ద ప్రధాన పైపులకు అనుసంధానం చేసిన జంక్షన్ బాక్స్ వద్ద లీకేజీ కావడంతో గత రెండు రోజులుగా నీరు వృథాగా పోతుంది. జిల్లాలోని పాలకుర్తి వరకు ఇదే పైపులైన్ ద్వారా త్రాగునీరు సరఫరా అవుతుంది. దీంతో భారీ స్థాయిలో మిషన్ భగీరథ నీరు వృథాగా రోడ్డుపై ప్రవహిస్తుంది. అధికారులు తగిన చర్యలు తీసుకుని నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



బచ్చన్నపేట: గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి రైతు వేదిక భవనాల వద్ద పరిసరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతు వేదికల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. గ్రామగ్రామాన జీపీ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. ఏఈఓలు, పంచాయ తీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.